మాజీ ఎమ్మెల్యేను కలిసిన హెచ్‌బీఎస్ డైరెక్టర్లు



కూన శ్రీశైలంగౌడ్‌ను సన్మానిస్తున్న హౌసింగ్ బిల్డింగ్ డైరెక్టర్లు

కుత్బుల్లాపూర్: నూతనంగా ఎన్నికైన హెచ్‌ఎంటి హౌసింగ్ బిల్డింగ్ డైరెక్టర్లు మంగళవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌ను కలిశారు. నూతన కమిటీ సభ్యులు ఆయన్ని సన్మానించారు. హెచ్‌బీఎస్ జనరల్ సెక్రెటరీ పండరి, వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, తులసీదాస్, శ్రీశైలం, కామేశ్వర స్వామి, వెంకన్న పాల్గొన్నారు.

ఎన్నికపత్రం అందజేత



సయ్యద్ సుల్తాన్‌కు ఎన్నికపత్రం అందజేస్తున్న అడ్‌హక్ కమిటీ సభ్యులు

రంగారెడ్డినగర్: నెహ్రూనగర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నికైన సయ్యద్ సుల్తాన్‌కు మంగళవారం ఎన్నికల అడ్‌హక్ కమిటీ సభ్యులు ఎన్నికపత్రం అందజేశారు. ఎన్నికల్లో 39 ఓట్ల మెజార్టీతో సుల్తాన్ గెలుపొందారు. సుల్తాన్ మాట్లాడుతూ.. బస్తీ అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకె వెళ్తానన్నారు. కార్యక్రమంలో ప్రసాద్, నారాయ ణ, మన్సూర్, వెంకటేశ్వరులు, నారాయణ గౌడ్, లతీఫ్, మతీన్, రఫిక్, యూసుఫ్, రిజ్వాన్ పాల్గొన్నారు.

దుర్గాదేవి నమోస్తుతే..

దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవార్లు దుర్గామాతగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి ఆలయాల్లో అమ్మవార్లకు అభిషేకాలు, కుంకుమార్చనలు జరిగాయి. అదే విధంగా పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

– రంగారెడ్డినగర్



బహదూర్‌పల్లిలో నిర్వహించిన పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు బొంగునూరి కిషోర్‌రెడ్డి



చిత్తారమ్మ ఆలయంలో.. కూన రవీందర్‌గౌడ్, సులోచన



చింతల్ భగత్‌సింగ్‌నగర్‌లో పూజలో పాల్గొన్న కొలన్ హన్మంతరెడ్డి



నిజాంపేట్‌లో హోమంలో కొలన్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు



జీడిమెట్ల డివిజన్‌లో జరిగిన పూజలో చెరుకుపల్లి భరతసింహారెడ్డి

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక.. సన్మానం

నిజాంపేట్: కౌసల్య కాలనీ నుంచి వరల్డ్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ ఓపెన్ డిస్ట్రిక్ట్ పోటీలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి, మొదటి స్థానాన్ని సంపాదించి, జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ విభాగాలకు వెంకట్, వనజ ఎంపికయ్యారు. దీంతో మంగళవారం కౌసల్య కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వారిని సన్మానించారు. పోటీలలో వెంకట్ బాడీ ఫిట్‌నెస్ జిమ్ మేనేజ్‌మెంట్, ఓనర్ అండ్ కోచ్ అయిన సీహెచ్ వెంకటేష్ బెంచ్ ప్రెస్, డెడ్ లిఫ్ట్ పోటీలలో 56కేజీల కేటగిరిలో ప్రథమ స్థానాన్ని సాధించగా, శిష్యురాలైన జంగా నాగ వనజాదేవి 75కేజీల కేటగిరిలో మొదటి స్థానాన్ని సాధించారు. వీరిద్దరూ తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ డెడ్‌లిఫ్ట్, బెంచ్ ప్రెస్ విభాగాలకు ఎంపికయ్యారు.



సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

బతుకమ్మ సంబురం



బతుకమ్మలతో ..



ప్రశాంతిహిల్స్ పార్కులో సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

కుత్బుల్లాపూర్: నియోజకవర్గంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం అర్ధరాత్రి వరకు కొనసాగిన వేడుకల్లో మహిళలు, యువతలు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు, పెద్దలు బతుకమ్మలను ఒక చోట పేర్చి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం స్థానికంగా ఉన్న కొలనులలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.



సంజయ్‌గాంధీనగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

నిలిచిన నీరు.. వాహనదారులకు తిప్పలు



జీడిమెట్ల పైపులైన్ రోడ్డులో నిలిచిన వరదనీరు

చింతల్: అధికారుల నిర్లక్ష్యం కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కుత్బుల్లాపూర్‌లో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షపు నీరు నిలిచిన ప్రాంతం నుంచి కుత్బుల్లాపూర్ నుంచి వెళ్లే ప్రధాన ఓపెన్ నాలాకు కేవలం 20 నుండి 30 మీటర్ల దూరంలో లోనే ఈ వర్షపు నీరు కొన్ని రోజులుగా నిలుస్తోంది. ఓవైపు వరదనీరు నిలిచిన ప్రాంతంలో మురుగునీటి పైపులైన్ ఉండగా.. ఇది పూర్తిగా నిండిపోయి శిథిలావస్థకు చేరడంతో వరద నీరు వెళ్లలేని పరిస్థితి తలెత్తింది. ఈ వరద నీటికి కేవలం 20 నుంచి 30 మీటర్ల దూరంలో ఉన్న ప్రధాన ఓపెన్ నాలా ఉంది. ఈ వరద నీరు నిలిచిన ప్రాంతంలో చిన్న గండి కొడితే ఈ నీరు అంతా వెళ్లి ఆ నాలాలో కలిసే అవకాశం ఉంది. అధికారులు స్పందించి రోడ్డుపై మురుగునీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

బాధ్యతలు స్వీకరించిన ట్రాఫిక్ సీఐ నరసింహారావు



సుభాష్‌నగర్: జీడిమెట్ల ట్రాఫిక్ సీఐగా నరసింహారావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సీఐ శ్రీనివాసరావు షాద్‌నగర్‌కు బదిలీ కాగా, ఆయన స్థానంలో కొల్లూరులో పనిచేసిన సీఐ నరసింహరావు ఇక్కడికి బదిలీపై వచ్చారు. స్థానికంగా ఉన్న ట్రాఫిక్ సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వాహనదారులు త్వరితగతిన గమ్య స్థానాలకు చేరే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

దుండిగల్: నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తు భవనంలో ఓ కార్మికుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిలకలూరిపేటకు చెందిన శేఖర్ (55) మూడు నెలలుగా పున్నయ్య అనే వ్యక్తి వద్ద సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. బహదూర్‌పల్లిలో ఓ బహుళ అంతస్తుల నిర్మాణంలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. సెప్టెంబర్ 28న నిర్మాణంలో ఉన్న భవనంలోనే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రిలో భద్రపరిచారు. మృతుడు ఫోన్ వాడకపోవడంతో అతని పూర్తి వివరాలు తెలియ రాలేదు. మృతుడి బ్యాగ్ తనిఖీ చేయగా కేవలం రెండు జతల బట్టలు మాత్రమే కనిపించాయి. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.